శివారు భూములకు అందని వంశధార నీరు..

ముదిరిన వరి నారు... రైతులకు కన్నీరు...!

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం శివారు సాగు భూములకు వంశధార నీరు అందకపోవడంతో రైతుల గోడు అరణ్య రోదనగానే మిగిలి పోతుంది. ఖరీఫ్ ప్రారంభం నుండి అంతంత మాత్రంగానే వర్షం పడుతుండంతో వంశధార చెరువులు కింద సాగు ప్రశ్నార్ధకంగా మారుతుంది. ఉబాలు జరిగి పంటలతో కళకళలాడాల్సిన పొలాలు ప్రస్తుతం బీడుగా దర్శనమిస్తున్నాయి. వరినారు పోసి ఇప్పటికే రెండు నెలలు దాటిపోయింది. వరి నారు కూడా ముదిరిపోయి పిలకలు పెడుతుందని రైతులు చెబుతున్నారు. ఇప్పుడు ఉబాలు చేసినా పెట్టిన మదుపులు వచ్చే పరిస్థితి కూడా ఉండదని ఆవేదన రైతులు వ్యక్తం చేస్తున్నారు. వంశధార ఎడమ కాలువ 60 ఆర్ఎల్ 5 ఎల్ బెండి ఛానల్ ద్వారా పెద్ద బొడ్డపాడు రామ సాగరం, సీతాపురం ఎర్ర చెరువుకు సాగునీరు అందవలసి ఉంది. అయితే గత నాలుగేళ్లుగా వంశధార నీరు వచ్చిన దాఖలాలు లేవు. వంశధార నీరు తీసుకొని రావాలనే ఆలోచన కూడా పాలకులు చేయడం లేదనే విమర్శ రైతులు నుండి వినిపిస్తుంది. దీంతో ఈ చెరువులు కింద పొలాలు ఉబాలు లేక బోసిపోతున్నాయి. వంశధార పరిధిలోకి వచ్చే సీతాపురం ఎర్ర చెరువులో ఇటీవల ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు వేసారు. పంచాయతీ తీర్మానం, ఇంజనీరింగ్ అసిస్టెంట్, స్థానిక విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ వ్యవస్థకే తెలియకుండా దౌర్జన్యంగా, అధికార పార్టీ బలంతో రోడ్డు వేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు వంశధార అధికారులు, ఇటు రెవెన్యూ అధికారులు, డిఎల్పిఓ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎవరూ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులపై రాజకీయ జోక్యం అధికం కావడంతోనే వారు మౌనం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎర్ర చెరువు 48 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండగా రోడ్డు వేయడం వలన సుమారు 5 ఎకరాల విస్తీర్ణం చెరువును కప్పివేశారు. ఈ చెరువు కింద సుమారు 260 ఎకరాలు సాగవుతుంది. రోడ్డు పేరుతో చెరువు కప్పేయడం వలన సాగునీటి నిల్వ సామర్థ్యం తగ్గి భవిష్యత్తులో సాగునీటి ఇబ్బందులు తలెత్తుతాయని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విషయమై చర్యలు తీసుకోవడం తో పాటు సీతాపురం ఎర్ర చెరువు, పెద్దబొడ్డపాడు రామసాగరంలోకి సాగునీరు వచ్చేలా అధికారులు, పాలకులు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో దళితులకు చిన్నచూపు

టిడిపి దళిత సాధికార కమిటీలో గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి దళితులపై దాడులు విపరీతంగా జరుగుతున్నా యని, ప్రభుత్వ విధానాల పై ప్రశ్నిస్తుంటే కేసులు పెడుతున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పలాస ప్రైవేట్ కళ్యాణ మండపంలో టిడిపి దళిత సాధికార కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు ఒక దళిత వైద్యుల్ని, మరో ప్రాంతంలో దళిత వ్యక్తిని హతమార్చి ఇంటికే పార్సిల్ చేసారంటే రాష్ట్రంలో వైసీపీ పాలన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూడడమే కాకుండా నాలుగున్నరేళ్ల కాలంలో ఒక్కరికైనా ఎస్సీ కార్పొరేషన్ పథకాలు ఇచ్చారా..? అంటూ ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వంలో దళితులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు సాక్ష్యం బాలయోగి, ప్రతిభా భారతి లను స్పీకర్లుగా నియమించారని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన 26 పథకాలను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని, అందులో కొన్ని పథకాలను పేర్లు మార్చారే తప్ప పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతున్నారన్నారు. దళితుల అభ్యున్నతి కోసం టిడిపి ప్రభుత్వం ప్రత్యేక జీవోలు తీసుకువచ్చి అమలు చేయడం జరిగిందన్నారు. దళిత హక్కులను కాలరాస్తున్నా రని, దళితుల అభ్యున్నతి కోసం ఎంత శాతం నిధులు వెచ్చించారో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. దళితులు ఉన్నత చదువు కోసం స్కాలర్ షిప్, పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీన్, ఆడ పిల్లకు పెళ్ళి చేసేందుకు పెళ్ళి కానుక ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే వైసిపి ప్రభుత్వం అందులో ఒక్కటైన అమలు చేస్తోందా అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓట్లు అమ్ముకో వద్దని, నీతి నిజాయితీ గా సేవలు అందించే వ్యక్తులకు ఓట్లు వేసి రాష్ట్రాన్ని, పలాస నియోజకవర్గాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. మరో ఆరు నెలల్లో రానున్నది టిడిపి ప్రభుత్వమని, ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు తట్టాబుట్టా సర్దుకొని పలాస నుంచి వెళ్ళిపోవడం ఖాయమన్నారు. పలాసలో జరుగుతున్న భూ కబ్జాలు, ఆక్రమణలు, అక్రమ వసూళ్లు పై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రభుత్వం వచ్చిన వెంటనే చిట్టాలు తెరిచి సంబంధిత వ్యక్తుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పలాస మున్సిపాలిటీ రోడ్డు అధ్వానంగా ఉందని, 80 అడుగుల రోడ్డు కాదని 80 అడుగుల మురికి కాలువ గా మారిపోయిందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, టంకాల రవి శంకర్ గుప్త, శాసనపురి మురళీ కృష్ణ, దళిత నాయకులు రమణ, వడ్డీ యాదగిరి, పట్ట మల్లేష్, సిపాయి రామకృష్ణ, బొబ్బిలి సంతోష్, వడ్డీ డిల్లీ, తివడాన శంకర్, మందస నాని, బోనెల బైరాగి, జి క్రాంతి, అరియాపల్లి ప్రభుదాస్, భీమారావు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగులో రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం

- ప్రకృతి వ్యవసాయంలో యూనివర్సల్ ప్రిన్సిపల్స్ (సార్వత్రిక సూత్రాలు) తప్పనిసరిగా పాటించాలి
- వర్చువల్ కాన్ఫరెన్స్‌లో రైతు సాధికార సంస్థ ఎక్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా ఎచ్చెర్ల మండల కేంద్రంలో ఉన్న టీ.టీ.డీ.సీ కార్యాలయంలో నిర్వహించ బడుతున్న ప్రకృతి వ్యవసాయ రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం ఆదివారం మూడవరోజు శిక్షణ తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ వర్చువల్ విధానంలో సమావేశంలో పాల్గొని సిబ్బందికి ప్రకృతి సాగులో యూనివర్సల్ ప్రిన్సిపల్స్ గురించి అలాగే వివిధ అంశాల గురించి చర్చించారు. సార్వత్రిక సూత్రాలలో ప్రధానంగా పంట భూమి అనేది ఖాళీగా ఉండకూడదని 365 రోజులు ఏదో ఒక పంటలతో కప్పబడి ఉండాలని తెలిపారు. అలాగే పలు పంటలు సాగు మరియు పంటల వైవిధ్యతను పెంచాలని అదేవిధంగా ప్రకృతి సాగుకు దేశవాళి ఆవు పాత్ర చాలా కీలకమని, ప్రకృతి వ్యవసాయంలో జీవ ఉత్ప్రే రకాలుగా బీజామృతం మరియు జీవామృతం ఉపయోగించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రీజనల్ థిమాటిక్ లీడ్ ప్రకాష్, రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ హేమసుందర్ గొలివివానిపేటలో పొలంబడి క్షేత్రాన్ని అలాగే ఎచ్చెర్ల గ్రామంలో ఉన్న యన్.పి.యం షాప్ ని సందర్శించారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డిపిఎం ధనుంజయ్, రైతు సాధికార సంస్థ నుండి వచ్చిన నీరజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డి.పి.పి చంద్రభాను, శ్రీనివాస్, బాబాజీ, గోవింద్ రెడ్డి, రమేష్, సనత్, మానస తదితరులు పాల్గొన్నారు.

శివసాగర్ బీచ్‌లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : అక్కుపల్లి శివసాగర్ బీచ్‌లో స్నానాలకు దిగి ప్రమాదవశాత్తు కెరటాలకు కొట్టుకుపోయి మృత్యువాత పడుతున్నారు. ఇటీవల ఇద్దరు మృత్యుఒడిలోకి చేరారు. దీంతో స్థానికులు నుండి పోలీసు శాఖ పై విమర్శలు వెల్లువెత్తాయి. వెంటనే పోలీసులు స్పందించి చర్యలు ప్రారంభించారు. స్థానిక ఎస్ఐ వై. మధుసూదన్ ఆధ్వర్యంలో ఆదివారం శివసాగర్ బీచ్‌లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ మాట్లాడుతూ పర్యాటకులు బీచ్‌లో తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సముద్రం లోతు ఉండే ప్రదేశాలలో పర్యటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పర్యాటకులు సముద్ర తీరం, ప్రకృతి అందాలు చూసి ఆనందించాలని, వీలున్నంత వరకు సముద్ర స్నానాలకు దూరంగా ఉంటే మంచిది అన్నారు. తప్పనిసరి పరిస్థితిలో స్నానం చేయాలంటే పెద్దలు పర్యవేక్షణ లోనే చేయాలని అన్నారు. పర్యాటకులు తాకిడి అధికంగా ఉండే ఆదివారం రోజు మెరైన్ పోలీసులు గస్తీకి వస్తే స్టేషన్ నుండి కానిస్టేబుల్ వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అప్పలనాయుడు, మెరైన్ ఏఎస్ఐ విజయ్ కుమార్, బైపల్లి సర్పంచ్ ప్రతినిధి డొంక విద్యాసాగర్, డి. సింహాచలం, పర్యాటకులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవలు విస్తృతం చేయాలి

జిల్లా సేవాదళ్ సమన్వయకర్త సూర రామచంద్రరావు మాస్టారు

విశాలాంధ్ర-హిరమండలం : మండల కేంద్రమైన హిరమండలం-2 సచివాలయం నకు ఎదురుగాగల ప్రేమ సాయి వృద్ధాశ్రమానికి ఆదివారం శ్రీకాకుళం జిల్లా సత్యసాయి సేవా సంస్థల సేవాదళ్ సమన్వయకర్త ఎస్.రామచంద్ర రావు, మహిళ సమన్వయకర్త అమ్మనమ్మ సందర్శించారు. ఈసందర్భంగా రామచంద్ర రావు మాస్టారు మాట్లాడుతూ సెప్టెంబర్ మూడో తేదీ నాడు శ్రీకాకుళం మున్సబ్‌పేటలో ఉన్న గాయత్రీ కళాశాల ప్రాంగణంలో జిల్లా సత్యసాయి సేవాదళ్ సమావేశం జరగనున్నదని, ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల్లో ఉన్న శ్రీసత్యసాయి సేవ సమితులు, భజన మండలిలో ఉన్న క్రియాశీలక సభ్యులు, జోనల్ కన్వీనర్లు, మందిరం కన్వీనర్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. బాబా వారి 100వ జయంతి నాటికి జిల్లాలో సాయి సేవలు ఇంకా విస్తృతం చేయాలని ఆయన సభ్యులను కోరారు. స్థానిక శ్రీసత్య సేవ సమితిని కూడా సందర్శించారు. ప్రేమతోనే సేవ చేయడం ద్వారా భగవంతుని ఆశీస్సులు పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ పప్పల అప్పలనాయుడు, సమితి కన్వీనర్ వెంకట్రావు, ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్ సాయిబాబా, చంటి మాస్టారు, కే.జయరాం, కే.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడు మృతి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం హరిశ్చంద్రపురం రైలు నిలయం సమీపంలో ఆదివారం ఉదయం సంతబొమ్మాళి మండలం గోవిందపురం గ్రామానికి చెందిన సీరాపు. శ్రీనివాస్ (34) మృతి చెందాడు. శ్రీనివాస్ స్కూటీ (ద్విచక్రవాహనం) పై వచ్చి రైల్వే ఫ్లైఓవర్ సమీపంలో ఆ వాహనాన్ని పార్కింగ్ చేసి ప్లాంట్ ఫారం పడమట చివర పలాసా నుంచి విశాఖపట్నం వైపు వేళ్ళే గుర్తు తెలియని రైలు కింద పడి మృతి చెందాడు. అప్పటికి మృతుడు వద్ద ఒక సెల్‌ఫోన్, వాంచీ, ఆంధ్రబ్యాంక్ ఏటీఎం కార్డు, కొన్ని లెక్కలతో కూడిన చీటి ఉన్నాయి. గ్యాంగ్ మాన్‌లు ఇచ్చిన సమాచారం మేరకు పలాసా జీఆర్‌పీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జీఆర్‌పీ మార్చురీకి చేర్చారు. కొంత సమయానికే వారి ధర్యాప్తులో మృతుడు శ్రీనివాస్‌గా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

ఆదిత్యుని ఆలయంలో కూచిపూడి నృత్యం

విశాలాంధ్ర-అరసవల్లి: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం గంటలకు ధర్మపథంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అనివెట్టి మండపంలో రాజమహేంద్ర వరం వాస్తవ్యులు శ్రీ బాల రాజారాజేశ్వరి కూచిపూడి నృత్యాలయం వారిచే కూచిపూడి నృత్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువు హేమాద్రి బదరీనాథ్, ఆలయ పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ లు ఉన్నారు.

పులి పాదముద్రలే ఆచూకీ...

విశాలాంధ్ర-హిరమండలం : దాదాపుగా ఒక నెల రోజులు నుంచి పులి పాదముద్ర లు కనిపిస్తున్నాయి. కానీ ఎవరి కంట పులి కనిపించడం లేదు. వంశధార రిజర్వాయిర్ గట్టు (పటేల్ కంపెనీ, కొల్లివలస పాత ఊరు) వద్ద పులి సంచరించినట్టు మత్స్య కారులు ఆదివారం గుర్తించారు. ఆదివారం ఉదయం 5 గం. సమయంలో చేపలు వేటకు వెళ్ళి తిరిగి వస్తుండగా..పులి సంచరించినట్లు పాద ముద్రలు కనిపించాయని మత్స్య కారులు తెలిపారు. ఇదిలా ఉంటే గత పదిరోజులుగా భామిని, కొత్తూరు, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, హిరమండలం మండలాల్లో పెద్ద పులి పాద ముద్రలు తప్పితే ఇప్పటి వరకు పులిని ప్రత్యక్షంగా ఎవరూ చూడలేదని ఫారెస్ట్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అస్సలు ఈ పులి శాఖహారా, మాంసాహారా ఏమి తిని బతుకుతుందో.. ఎక్కడ జంతువులను చంపి తిన్న దాకలాలు లేవు, అస్సలు నిజంగా పులి సంచరిస్తే ఎవరికంట పడదా? ఏదిఏమైనా ఇలాంటి మంచి పులులు సంచారించడం వల్ల ఏ హాని జరుగదు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-రణస్థలం : శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం జరిగే చదవ డం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ముందుగా దినపత్రికల పఠనం, కథలను చదివించడం, స్ఫూర్తినిచ్చే శీర్షికలను చది వించడం జరిగింది. 'ఒక్క మొదటి అడుగుతోనే' అనే శీర్షికలో ఎంతటి సుదూరమైన ప్రయాణం చేయాలన్నా మనిషి మొదటి అడుగుతోనే సాధ్యమవుతుందని మొదటి అడుగు వేయడం కష్టం. అడుగు పడిందంటే విజయం లభించినట్లే అని విద్యార్థులతో చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత భవనాల నిర్మాణానికి దరఖాస్తులు

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రా లకు శాశ్వత భవనాల నిర్మాణానికి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ హెచ్.కే కామాక్షి ప్రకటించారు. శాశ్వత భవనాలు లేని ప్రభుత్వ స్థలం ఉన్న గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత భవన నిర్మాణానికి ప్రతిపాద నలు పంపిస్తున్నట్లు వివరించారు. స్థలం ఉండి భవన నిర్మాణం కావాలనే అంగన్వాడి కార్యకర్తలు పంచాయతీ తీర్మానంతో దరఖాస్తు ఇవ్వాలన్నారు.

జీవామృతం పర్మినెంట్ ఫిట్స్ ఏర్పాటు

ఎల్.టు డిజిటల్ సురేష్

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రకృతి వ్యవసాయంలో రైతులు పొలం వద్ద పర్మినెంట్ గా ఉండే జీవామృతం కుండీలను ఏర్పాటు చేయడం జరిగిందని నక్క చిరంజీవి తెలిపారు. ఆమదాలవలస మండలం చేపేన పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో యల్.టు డిజిటల్ గా పనిచేస్తున్న చేపేన సురేష్ తన యొక్క సొంత పొలం వద్ద అలాగే ముగ్గురు రైతులతో జీవామృతం కుండీలను పెట్టించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ ఈ విధంగా పొలం గట్లపై జీవామృతం కుండీలను పెట్టుకోవడం వల్ల రైతులకు సులువుగా జీవామృతాన్ని తయారు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. అలాగే సంవత్సరం పొడుగునా పంట కాలం మొత్తం జీవామృతాన్ని తయారుచేసుకొని పంటల వినియోగించు కోవచ్చునని అన్నారు.

కౌమార బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర-జలుమూరు : తాజా ఆదేశాల ప్రకారం 12 నుండి 18 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన కౌమార బాలికలందరికీ హిమోగ్లోబిన్ శాతం పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని డెప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ లక్ష్మీ తులసీ ఆదేశించారు. జలుమూరు మండలం పరిధిలోని తిలారు ఆర్ఎస్ లో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. డా.వంశీ కృష్ణ, డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యునికి సన్న బియ్యం మాటేమిటి..?

- బియ్యం వ్యాపారులతో సిఎస్డిటి మిలాకత్
- ప్రభుత్వ ఆదేశాలు పట్టని సివిల్ సప్లై అధికారులు
- ధరల స్థిరీకరణ నిధి ఏమైనట్లు..?

విశాలాంధ్ర-ఆమదాలవలస: దారిద్రరేకకు దిగువనవున్న ప్రతి ఒక్కరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడు గూడు గుడ్డ లో భాగంగా కిలో రూపాయికే 5 కేజీల బియ్యాన్ని అందిస్తున్నారు. అవి నెలరోజులపాటు చాలా నందున సబ్సిడీ ధరకే సన్న బియ్యం అందిస్తున్నామని ఊదరగొట్టిన ప్రభుత్వ పెద్దలు, వాటి అమలులో కార్యాచరణ రూపొందించు కోలేదన్న విమర్శలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు సివిల్ సప్లై అధికారులు స్థానిక వ్యాపారులతో మిలాకత్ కావడంతో క్షేత్రస్థాయిలో పథకం అమలు తీరు నీరు కారుతుంది. కనీసం ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను సైతం అమలు చేయడంలో సి ఎస్‌డిటిలు వైఫల్యం చెందారు. నేతల వద్ద మార్కులు కొట్టేందుకు, వారి ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు కనికట్టు మాటలు చెప్పి తప్పించు కుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. అధికారులను ఇదేం తీరు అని ప్రశ్నించిన వారికి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడుతుందని సున్నితంగా బదులిస్తున్నారు. అమాంతం పెరిగిన ధరలతో తమకేమీ సంబంధం లేనట్టే వ్యవహరిస్తున్న వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో, చూస్తుంటే పరిస్థితి ఇట్టే అర్థమవుతుంది. సామాన్యుడికి సైతం సన్న బియ్యం అందించాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం రైతు బజార్లో సన్నబియ్యం అమ్మకాలు తమ్మినేని సీతారాం గత నెల 19వ తేదీన ప్రారంభించారు. వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థ అత్యంత పారదర్శ కంగా వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. సన్న బియ్యం కేజీ 48 రూపాయలు వంతున పేదలందరికీ అందించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చినప్పటికీ సివిల్ సప్లై అధికారులు వాటిని తుంగలో తొక్కారు. మార్కెట్లో బియ్యం హోల్సేల్ వ్యాపారులతో సిఎస్‌డిటి, రెవిన్యూ అధికారులు కలిసి ఒప్పందం కుదుర్చుకొని నెల రోజులు విక్రయాలు చేసేలా స్పీకర్ తమ్మినేని సీతారాంతో ప్రారంభోత్సవం చేయించారు. ఆరుగురు ప్రధాన వర్తకుల 12 గంటల బియ్యాన్ని రైతు బజార్లో ఏర్పాటు చేశారు. 25 కేజీల బ్యాగు ఒక్కొక్కటి 1250 రూపాయలు చొప్పున విక్రయాలు చేపట్టిగా కేవలం నెల రోజులలో 21 బ్యాగ్ మాత్రమే సేల్ అయింది. దీంతో సన్న బియ్యం స్టోర్‌ను వ్యాపారులు మూసేశారు. పట్టణంలో సుమారు 30మంది వరకు బియ్యం వ్యాపారులు ఉన్నప్పటికీ ఆరుగురు మాత్రమే ముందుకు వచ్చి సబ్సిడీ విక్రయాలకు చర్యలు తీసుకున్నారు. వీరిలో బాటా శ్రీను నాయకత్వం వహించి మిగిలిన వారే దగ్గర 2000 రూపాయలు వంతున వసూలు చేశారు. బియ్యం వెక్కిరించే వాయికి జీతం పేరిట 24 మంది వద్ద వసూలు చేసినట్టు తెలిసింది. సివిల్ సప్లై అధికారులు, సిఎస్‌డిటి వర్తక సంఘ నేత మీలాకాత్ ఆ మొత్తాలను దిగమింగి నట్లు వ్యాపార వర్గాలు చర్చించుకుంటున్నాయి. మార్కెట్లో లభించే ప్రతి నిత్యవసర వస్తువును సామాన్యుడు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వస్తు ఉత్పత్తి తగ్గినప్పుడు, డిమాండ్ క్రమంగా పెరుగుతుందన్నారు. దీనివలన సామాన్యులకు అందుబాటులోలేని విధంగా ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.ఇటువంటి సమయంలో అటువంటి నిత్యవసర సరుకులను ప్రభుత్వమే కొనుగోలు చేసి,మార్కెట్ ధరలకు అనుగుణంగా సబ్సిడీతో కూడిన రేటుతో అందించడం జరుగుతుంది. ప్రస్తుత ప్రభుత్వం మా దిశగా అడుగులు వేయలేదని తెలుస్తుంది. నిత్యవసర సరుకుల ధరల స్థిరీకరణ నిధి ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయి. 3000 కోట్లు నిధిని ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ అవి ఊకదంపుడు ప్రసంగాలే అయ్యాయి. అవసరాలు తెలుసుకొని సహజమైన ధరలకు నిత్యావసరాలు అందించాల్సిన పాలకులు అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టకపోవడం వలన సామాన్యుడు అధిక ధరకు బియ్యం కొనలేక కాళీ కడుపుతో కాలం కడుపుతో ఉన్నట్లు తెలుస్తోంది. పాలకులు అధికారులు సమ న్వయంతో వ్యవహరించి సామాన్యునికి సన్న బియ్యం అందించాల్సి ఉంది. ప్రభుత్వం పారదర్శకంగా సబ్సిడీ

పాలకొండ రాజకీయ తెరపై కొత్తూరు టీచరమ్మ

టీడీపీ టికెట్‌కై ఆశావహుల జాబితాలో చేరారు

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరుకు పక్కనున్న పాలకుండ ఎస్టీ నియోజకవర్గం నుండి రానున్న ఎన్నికల్లో పోటీ చేయడానికి కొత్తూరు మండలం జోగిపాడు గ్రామానికి చెందిన ఓ టీచరమ్మ మోజురు తేజోవతి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈమె తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశిస్తూ కొద్దిరోజుల క్రితం ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కలిసినట్లు ఆమె ఇక్కడ మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగా తేజోవతి గత రెండు, మూడు రోజులుగా టీడీపీ మండల స్థాయి నాయకులను కలుస్తున్నారు. ఈమె ఉన్నత విద్య చదివారు. ప్రస్తుతం వంగర మండలంలో ఎల్.ఎఫ్.ఎల్ ప్రధాన ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. కాగా ఇప్పటికే పాలకొండ నియోజకవర్గం నుండి సిటింగ్ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ, ఆ తరువాత ఆ పార్టీ నాయకురాలు నారీ శక్తి రాష్ట్రపతి అవార్డు గ్రహీత పడా ల భూదేవి కూడా ఇక్కడ నుండే పోటీకి టీడీపీ టికెట్ బరిలో ఉన్నారు ఆ పార్టీ కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉంటున్నారు. ఇపుడు తాజాగా టీచరమ్మ తేజవతి కూడా ఆశావాహుల జాబితాలో చేరారు.

చాత్తాద శ్రీ వైష్ణవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవపట్నం హరి నారాయణ

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర ప్రభుత్వం చాత్తాద శ్రీ వైష్ణవుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవపట్నం హరి నారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని అగ్నికుల క్షత్రియ సంఘ భవనంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం 20వ సమావేశం కవిటి మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీ పురుషోత్తం శ్యామసుందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాత్తాద శ్రీ వైష్ణవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవపట్నం హరి నారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాత్తాద శ్రీ వైష్ణవుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు ఈ సందర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గం అధ్యక్షులు యతి రాజ్యం బాలగోపాలం ఇచ్ఛాపురం చాత్తాద బంధువుల తరపున నియోజకవర్గ స్థాయిలో కమ్యూనిటీ కమ్యూనిటీ భవనం కొరకు 10 సెంట్లు స్థలాన్ని మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ మాస్టారు,గౌరవ అధ్యక్షులు శ్రీ పురుషోత్తమ నారాయణస్వామి,బొంతల కోటి కృష్ణారావు, కార్యదర్శి శివకృష్ణ, చిరంజీవి,కన్వీనర్ వరప్రసాద్, బుషి, ఈసీ మెంబర్లు ప్రకాష్, ఉమాపతి, గణపతి, చిరంజీవి, చాత్తాద బంధువులు పాల్గొన్నారు.

పేద మహిళకు రూ. 7000 ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మందస : మందస మండలం పొత్తంగి గ్రామానికి చెందిన కవిత నాయక్ అనే మహిళ గత కొంత కాలంగా గుండెకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె తల్లి తండ్రులు, భర్త కూడా మృతి చెందారు. ప్రస్తుతం అక్క సంరక్షణలో ఉంటున్నారు. వారిది చాలా పెదకుటుంబం, పొత్తంగి గ్రామ యువత ఆమెకు సహాయం అందించమని శ్రీ పవనపుత్ర సేవా సంస్థ సభ్యులను కోరగా సంస్థ సభ్యుల సహకారంతో ఆదివారం 7000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవపకులు మజ్జి భాస్కరరావు,కార్యదర్శి మజ్జి శ్రీకాంత్, సభ్యులు మురళి మనోహర్ పాడి, పిన్నింటి వాసు, కొత్ర నవీన్, నరసింహ, మిస్కా దిలీప్ కుమార్, బొడ్డు దేవేంద్ర,బుడ్డెపు చంద్రశేఖర్, మనోజ్ పానిగ్రాహి, మురపాక రాజు, సాడి శివాజీ, కాతిల సోమేశ్వరరావు,కోన రూపానందం, బీది గోపాలు, ధనుంజయ్, శ్రీకాంత్ నాయక్, కర్రి నరేష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు సరుబుజ్జిలి మండల ఆశ్రమ బాలిక వసతిగృహ విద్యార్థులకు చిన్నారి చేదోడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎస్సై కె. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుత విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళన చెందకుండా ఉన్నట్లయితే ఉన్నత శిఖరాలని అధిరోహించి వచ్చుని, చిన్నతనం నుండి చట్టాల పైన, పరిసర ప్రాంత వ్యక్తులు పైన, ప్రదేశాల పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు గురువులు చెప్పిన మాటలను తూచ తప్పకుండా పాటించినట్లయితే మంచి క్రమశిక్షణ గల పౌరులుగా జీవితాన్ని అవలంబిస్తారని అన్నారు. చిన్నారి చేదోడు కార్యక్రమంలో మండల కౌన్సిలర్ తాడేల సుధారాణి పిల్లలకు గుడ్ మరియు బ్యాడ్ టచ్ లు గురించి అవగాహన కలిగి ఉండాలని, చుట్టుపక్కల గల వ్యక్తుల ప్రవర్తనను పరిశీలించాలని, అనుమానం కలిగితే జాగ్రత్త పడాలని అలాగే అందుబాటులో ఉన్న తల్లిదండ్రులకు లేదా పాఠశాలలో గల ఉపాధ్యాయులు పరిస్థితిని తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సాయి రూరలు డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ తాడేలా రాజారావు, ఆశ్రమ పాఠశాల వార్డెన్ పూర్ణిమ, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

కిచెన్ గార్డెన్‌పై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-పలాస : విద్యార్థులకు పొలంబడి,కిచెన్ గార్డెన్ పై తల్లి తండ్రులు అవగాహన కల్పించాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. ఆదివారం జేడీ ఫౌండేషన్ మరియు గ్రీన్ ఆర్మీ సంయుక్తంగా బీసీ హాస్టల్ కాశీబుగ్గ ఆవరణలో మొక్కలను నాటారు. జెడి ఫౌండేషన్ ప్రతినిధి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల తమ పిల్లల్ని సాఫ్ట్ వేర్ వైపు మళ్ళించాలని చూసే ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల్లో పొలంబడి కిచెన్ గార్డెన్ పై అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ పొలంబడి కిచెన్ గార్డెన్ చాలా అవసరమని ఇటీవల కాలంలో టమాట రేట్లు పెరిగిన సందర్భంలో మంచి రైతులుగా ఎదిగి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యాయ వార్డు గ్రహీత అస్పాన మధుబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి సీలాపు ఉపేంద్ర ,బయాలజీ ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాస్, బోకర దుర్యోధన గ్రీన్ సభ్యులు రెయిన్ బో డిజిటల్స్ నూకల హేమసుందర్ వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ మలుపు ప్రమాదాలకు పిలుపు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం హరిశ్చంద్రపురం నుంచి జాతీయ రహదారికి వెళ్ళే మార్గంలో ఉండే ఒక మలుపు ప్రమాధాలకు నెలవయింది. రోడ్డుకు ఇరువైపుల చెట్లు, ముళ్ళపొదలు, దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు ఉండటంతో మలుపులో దగ్గరకు వచ్చినంత వరకు ఎదురుగా వచ్చిన వాహనాలు కనిపించకపోవడంతో తరచు ఇక్కడ ప్రమాధాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల వారం రోజుల వ్యవధిలో మూడు మోటారు సైకిల్ ఢీకొని నలుగురు తీవ్రంగా గాయపడగా ఆ సంఘటన జరిగిన వారం రోజుల్లో ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్‌ను మరో మోటర్ సైకిల్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. ఇలా నిత్యం ఎదో ఒక సంఘటన జరుగుతున్న పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా సంబంధిత అర్అండ్‌బి అధికారులు పట్టించుకోలేదని వాహసదారులు, గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు ఇరువైపుల జంగిల్ క్లియరెన్స్ చేసి ప్రమాధాలను నివారించాలని పరిసర గ్రామాల ప్రజలు, వాహనదారులు అధికారులకు కోరుతున్నారు.

మహిళా శక్తి మహా శక్తివంతమైనది

విశాలాంధ్ర,కాశీబుగ్గ : రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా అందుకు మహిళా శక్తి ప్రధానమైనదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మండలంలోని గురుదాస్ పురం గ్రామంలో ఆదివారం సాయంత్రం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురవీధుల్లో మహిళలతో ఆమె పర్యటించి టిడిపి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని మైల్కు న్యాయం జరగాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహా శక్తి పథకాలను ప్రవేశ పెట్టనున్నారని చెప్పారు. మహిళలకు అండగా నిలవాలని ఉద్దేశంతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే అధికారంలోకి టిడిపి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు మహిళలు సహకరించి టిడిపి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గురుదాసుపురం సర్పంచ్ కుత్తుం రూపవతి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్ కుమార్, టీడీపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధించి, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్లాస్టిక్ నిషేధించి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు అన్నారు, స్థానిక మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ఆదేశాల మేరకు యువ క్లబ్ ను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో యువ క్లబ్బులు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ ఎం కృష్ణ వేణి మాట్లాడుతూ యువ క్లబ్ గురించి వాటి యొక్క విశిష్టత గురించి తెలియజేశారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రదేశాల గురించి మరియు సాంప్రదాయాల గురించి, యువకులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేధించాలని వాటి గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని జిల్లా పర్యాటక అధికారి తెలియజేశారు. అలాగే సైకిల్ తొక్కడం మరియు మట్టి పాత్రలు వాడడం ఇంటిదగ్గర తయారుచేసిన వంటను తినడం, ఇంటి దగ్గర నుండి త్రాగు నీళ్ల బాటిల్ తీసుకెళ్లడం ఈ సమావేశం ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉప సంచాలకులు, కళాశాల లెక్చరర్లు రాజేశ్వరి, అప్పారావు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-బెలగాం : అత్తా కోడలు గొడవలో మనస్తాపం చెంది అత్త హార్పిక్ తాగి ఆత్మహత్య పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వీరఘట్టం మండలం నడుకూరు గ్రామానికి చెందిన రౌతు అచ్చియమ్మకు పెళ్ళయి 40సం.లు అయింది, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్దకోడలు కనక మహాలక్ష్మి చేత వీరకత్తె అయిన బేరి నాగమణికి తిట్టించుతున్నానని భావించి, చిన్న కోడలు గొడవపడి తన కుమార్తె కావ్యని తీసుకొని తన ఇంటికి ప్రక్కింటికి వెళ్ళిపోయింది. ఎప్పుడూ మా చిన్నకోడలు ఇలా మాతో గొడవపడి తీసుకొని వెళ్లిపోతుంది, ఏమిటి గొడవని మనస్థాపం చెంది ఇంటిలో ఉన్న బాత్రుం క్లీనర్ హార్పిక్ ను తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. దీంతో వాంతులు చేసుకోవడం చూసిన కుమారులు విషయం తెలుసుకొని వీరఘటం పిహెచ్సీకి తీసుకొని వెళ్ళగా అక్కడ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

తెప్పలకు వేమన కవితా నిలయం పురస్కారం

విశాలాంధ్ర-పలాస : జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా. తెప్పల కృష్ణ మూర్తికు వేమన కవితా నిలయం పురస్కారం లభించింది. శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఆదివారం జరిగిన గిడుగు రామ్మూర్తి పంతులు 160వ జయంతి, తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని తెలుగు భాషోద్యమ కిరీటి గిడుగు కవితా గానం చేసారు. అనంతరం పిక దుశ్శాలువ ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్సులు మహమ్మద్ రఫీ బుర్రి కుమార రాజా, ముఖ్య అతిథి డా.కె.ఏ రాములు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరీసా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పలాస : పలాస లైన్స్ క్లబ్ కార్యాలయంలో ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ థెరీసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న 46 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్ హిమాచలం, సెక్రటరీ తమ్మినాన మాధవరావు, కోశాధికారి నెమలిపురి అప్పారావు, కణితి హేమచలం, ఉషాహేమా చలం, కేపీ రామన్న, సిందిరి మధుసూదన రావు, ఎల్.కొండలరావు, ఉమా, బమ్మిడి నాగేశ్వరావులు పాల్గొన్నారు.

శ్రీరామ మందిరంలో గీతాయజ్ఞం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామ శ్రీరామమందిరంలో ఆదివారం చాతుర్మాస వ్రత దీక్షలో భాగంగా 8వ అదివారం గీతాశ్రయంకు చెందిన ప్రవచన కారులు నవపల రమణకరుణాకర్ వారిచే గీతాయజ్ఞం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం పవిత్రోపణ ఏకాదశి ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భగవద్గీత పఠనం, విష్ణు సహస్రనామం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గీతాయజ్ఞంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదం పెట్టారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా తయారు చేసిన బెల్లం పంపిణీ

విశాలాంధ్ర-బొబ్బిలి : విజయనగరం జిల్లా బొబ్బిలి డివిజన్ నుండి ప్రకృతి వ్యవసాయ ద్వారా తయారు చేసిన బెల్లం తిరుమల తిరుపతి దేవస్థానంకి ఎమ్మెటీజి సంస్థ ద్వారా పంపించడం జరుగుతుందని బెల్లం ఉంచిన లారీని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేతులు మీదుగా జెండా ఊపి పంపించారు.. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిది శంబంగి వేణుగోపాల్‌నాయుడు, గొట్టాపు సూర్యనారాయణ, బెల్లం రైతులు అట్టాడ తిరుపతి, అట్టాడ మాధవ తదితరులు పాల్గొన్నారు.

సర్వే నంబర్ ఒకటి రిజిస్ట్రేషన్ వేరొకటి..!

- రిజిస్ట్రేషన్ చట్టానికి తూట్లు... - ప్రభుత్వ ఆదాయానికి గండి
- దస్తావేజులేఖర్ల చేతివాటం

విశాలాంధ్ర-ఆమదాలవలస: వండి వడ్డించే వారు ఉంటే ఎక్కడ ఉన్నా భోజనం దొరుకుతుందన్న చంధంగా ఉంది ఇటీవల కాలపర్తి గ్రామంలో జరిగిన ఒక భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ. ఆ గ్రామంలో కొన్ని ప్రభుత్వ భూములను సైతం ఒక్కొక్క సర్వే నంబర్లు వేసి అమ్మకాలు జరుగుతున్నాయి అన్న ఆరోపణలు గతంలో చాలా వినిపించాయి. ఎటువంటి పట్టాలు గాని వంశపారంపర్యంగా వస్తున్న దస్తావేజులు కానీ లేకుండా కొందరు గ్రామ పెద్దలు ప్రభుత్వానికి చెందిన భూముల ను తమ ఆధీనంలోకి తీసుకొని రెవెన్యూ కార్యాల యంలో రికార్డులను సైతం ట్యాంపరింగ్ చేసి తమ పేర్లను అందులో చేర్పినట్లు ఆ గ్రామంలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కాలపర్తిలో భూములు మార్పిడికి కొంతమంది తప్పుడు ధృవపత్రాలతో ఆ భూమిని సొంతం చేసు కుంటున్న వైనం వెలుగులోకి వచ్చింది. రిజిస్ట్రేషన్ చట్టం1906 లో రిజిస్ట్రేషన్ రూల్స్ ప్రకారం దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేస్తే సెక్షన్ 81 ప్రకారం అటువంటి అధికారులు, చేయించిన వారు కూడా శిక్షార్హులు. ఆమదాలవలస సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సరుబుజ్జిలి బూర్జ ఆముదాలవలస ప్రాంతాల్లోని భూములను రిజిస్ట్రేషన్ చేస్తుంటారు. ఇందు కుగాను డాక్యుమెంట్ రైటర్లు కొందరు వారి మీద శక్తిని ఉపయోగించి వారి దగ్గరకు వచ్చి న పత్రాలను సున్నితంగా గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేస్తారు. ఆ సమయంలో భూమి వివరాలు సబ్ రిజిస్టర్ అడిగినప్పుడు ఈ డాక్యుమెంట్ రైటర్ లే వాటి స్థితిగతులను వివరించినట్లు నమ్మిస్తారు దీంతో రిజిస్ట్రేషన్ తంతు పూర్తవు తుంది. ఇలా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసినందుకు కొంత మొత్తాన్ని నొక్కేస్తున్నట్లు కూడా తెలిసింది. ఈ అనాధికారిక లంచాల వసూలు చేసేందుకు గాను కార్యాలయంలోనే ఒక అనధికారిక వ్యక్తిని సిబ్బంది నియ మించుకున్నట్లు తెలుస్తోంది. లంచాలు ఇవ్వని వారి పట్ల ఈ అతిబల రాముడు దౌర్జన్యనికి పాల్పడి పసూళ్లు చేస్తాడన్న పుకార్లు ఈ ప్రాంతంలో షికారులు చేస్తున్నాయి. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా కొందరు ఎత్తిరిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇటువంటి అంశాలను నిశితంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టాలి. కాలపర్తి గ్రామంలో ఎటువంటి ఒరిజినల్ పత్రాలు లేనప్పటికీ సర్వే నంబర్ 452/1, ఆగస్టు రెండవ బుధవారంలో రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ నెంబర్ పూర్తిగా గ్రామకంఠానిది అయినప్పటికీ గ్రామస్తులు నివ్వెర పోయేలా గ్రామ కంఠం నెంబర్తో రోడ్డు పక్కన ఉన్న మూడున్నర సెంట్లు స్థలాన్ని ఇద్దరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయించుకు న్నారు. 11.25 అడు గుల వెడల్పు, 135 అడుగుల పొడవు స్థలాన్ని ఇద్దరు రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది సహాయ సహకారా లతో సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రామ కంఠంలోని భూమిని రిజిస్ట్రేషన్ చేయా లంటే అందుకు తగిన ధ్రువ పత్రాలను, ఎఫ్ఎంబి ని, అందు లో సీరియల్ నెంబర్లను పరిశీలించాల్సి ఉంది. డి పట్టా భూములను రిజిస్ట్రేషన్ చేయాలంటే ఎన్వోసీ తప్పనిసరి. గ్రామకంఠం, ప్రభుత్వ భూములను దళారు లు మధ్య వర్తులు రింగ్ మాస్టర్ గా వ్యవ హరించి యదేచ్ఛగా పక్కా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న విమర్శలు ఎంతో కాలంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాన్ని నిశితంగా పరిశీలించాల్సిన అధికారులు కూడా రింగ్ మాస్టర్ల వలలో పడుతున్నారు అన్న వాదన వినిపిస్తుంది. భూమి వాస్తవ స్థితిని తెలుసు కోకుండా సర్వే నెంబర్లు రికార్డులు పరిశీలించ కుండా కనీసం పంచాయతీ కార్యదర్శి పీఆ ర్వోల డిక్లరేషన్ లు లేకుండానే, భూమి సవరణ నెంబర్లు కూడా చూడకుండా జిరాక్స్ కాపీలతో రిజిస్ట్రేషన్ చేసిన వైనం ఆముదాల వలసలో వెలుగు చూసింది. ప్రభుత్వం ఇటీ వల ప్రతి ష్టాత్మకంగా భూముల రిజిస్ట్రేషన్ పక్కాగా ఉండాలని, లబ్ధిదారులకు పారద ర్శకంగా ప్రభుత్వ సేవలు అందాలని ఉద్దే శంతో సచివాలయాల్లోని ఈ తంతు నిర్వ హించాలని అందుకుగాను ఈ- డాక్యు మెంట్స్ విదానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తరుణంలో ఇటువంటి ప్రభుత్వ భూములు పక్క రిజిస్ట్రేషన్ చేయడంపై భూ దందా దారులు పెట్రేగి పోతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూములు పక్కా రిజిస్ట్రేషన్ వెనుక కొంతమంది అధికారులు డాక్యుమెంట్ రైటర్లు పెద్దరికాన్ని రాజముద్రగా భావిస్తున్న ట్లు ఆయా వర్గాలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన కొంత మంది అధికారులు ప్రలోభాలకు లోబడి ఇటువంటి ఘాతుకానికి పాల్పడి ప్రభుత్వ భూములను కబ్జాదారుల చేతికి అందించటం పై దర్యాప్తు నిర్వ హించా ల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ ఇటు వంటి అక్రమ రిజిస్ట్రేషన్ లపై ప్రభుత్వ ఉన్న తాధికారులు కఠిన చర్యలు తీసుకో వలసిన అవసరం ఉంది.

గ్రావెల్ అక్రమ తవ్వకాలను పట్టించుకోని యంత్రాంగం

విశాలాంధ్ర-వంగర : మండలంలో అక్రమార్కులు కొండలను పిండి చేస్తున్నారు.ఎవరికి ఏసమాయంలో గ్రావిల్ అవసరమనుకుంటే సరి ఎవరి అనుమతులు అవసరం లేదు. గ్రావిల్‌ను ఇష్టానుసారంగా తరలిస్తున్నారు. ప్రస్తుతం మగ్గూరు, కొండ వద్దను అక్రమ గ్రావిల్ ను ఆదివారం ఉదయం నుండి తరలిస్తున్న ప్పటేకీ సంభందిత అధికారులు ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. గ్రావిల్ తవ్వకాలకు ఏటువంటి అనుమతులు పొంది లీజు చెల్లించిన తరువాతనే తవ్వకాలు చేయాల్సి ఉంటుంది.ఇక్కడ మాత్రం అవేమీ లేకుండా పోలీస్, రెవెన్యూ అధికారులు కల్ల ముందు నుండియే ఇష్టానుసారంగా తరలిస్తున్నా చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమ తవ్వకాలు, తరలింపులూ యదేచ్ఛగా జరుగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వ స్థలాల్లో ఫిల్లింగ్ కోసం మట్టిని, గ్రావెల్‌ను తరలించాలంటే కలెక్టర్ ద్వారా అనుమతి తప్పని సరి. ప్రస్తుతం ఇక్కడ మగ్గూరు అరసాడ గ్రామానికి చెందిన వారు ఈ అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిపి బిల్డింగ్‌లు ఫిల్లింగ్‌లు, రోడ్లు నిర్మాణానికి తరలిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అధికారుల అండదండలు తోడవడంతో పట్టపగలే అక్రమంగా వందలాది ట్రాక్టర్ల గ్రావెల్ తరలిస్తున్నారు.గ్రావిల్ కొండలను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావిల్ రహదారి నిర్మించేందుకు గ్రావెల్ రవాణా చేస్తున్నారు. లక్షల విలువచేసే గ్రావెల్ పట్టపగలే అధికారుల కనుసన్నల్లో అక్రమంగా అక్రమ గ్రావెల్ తవ్వకాలచేస్తున్నప్పటికీ పట్టించుకోని అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తుండటంతో ఈ అక్రమ గ్రావిల్ అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిపి భవనాలు ఫిల్లింగ్, రహదారులు నిర్మాణానికి తరలిస్తున్నప్పటికీపట్టించఅక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిపి భవనాలు ఫిల్లింగ్, రహదారులు నిర్మాణానికి తరలిస్తున్న ప్పటికీపట్టించుకునే నాథుడు కరువయ్యాడు. మండలంలో మగ్గూరు, వంగర, బంగారువలస, కొప్పరవలస, కొండ చాఖరాపల్లి, గ్రామాల సరిహద్దుల్లో గ్రామాల సరిహద్దులోగల గ్రావిల్ భూములలో,కొండలను నిత్యంపిండిచేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లక్షలాది రూపాయల విలువచేసే గ్రావెల్ పట్టపగలే అధికారుల కనుసన్నల్లో అక్రమంగా తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ అక్రమ గ్రావెల్ తవ్వ ఇప్పటి నుంచి కాదు.గత కొన్నేళ్లుగా ఎవరికి ఎప్పుడు అవసరమైతే, వెంట వెంటనే తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గ్రావెల్ తవ్వకాలు జరపాలంటే ప్రభుత్వ అనుమతులు పొంది ఉండాలనే నిబంధన చట్టాలను తుంగలో తొక్కి లక్షల విలువచేసే గ్రావెల్ లో అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమానికి గురవుతున్న ప్రభుత్వ ప్రకృతి సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వంగర మండలంలో గలగ్రావిల్ కొండలన్నియు గ్రావిల్ తవ్వకాలు వల్ల పిండయి మొత్తం పెద్ద,పెద్ద గుంతలు,చెరువు ల్లా మారి పోయి కనిపిస్తున్నాయి.

బాలురు, బాలికల బాడ్మింటన్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జమ్ము గ్రామం వద్ద పడాలపేటలో ఆదివారం ఎపిక్ బాడ్మింటన్ స్టేడియంలో జిల్లాస్థాయి అండర్-11, 13, 15 బాలురు మరియు బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు-కమ్-సెలక్షన్స్‌ను ఎమ్మెల్సీ, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు, ఇందుకూరి సుధారాజు ప్రారంభించారుఈ సందర్భముగా, క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ క్రీడాకారులు నిత్యం సాధన చేసి నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, లక్ష్యాన్ని ఛేదించాలనే తపన ఉంటే చాలు ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు విజయాలు వాటంతట అవే ముందుకు వచ్చి చేరతాయని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే క్రీడల్లో ఆసక్తి ఉండాలని, తమ పిల్లలను మంచి క్రీడాకారులుగా చేయాలనే తపన తల్లిదండ్రులలోను, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందాలన్న ఆశయం పిల్లల్లోను ఉండాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భముగా ఆకాంక్షించారు. ఆటలే పిల్లల భవితకు బాటలని, పిల్లల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు చాలా ముఖ్యమని క్రీడల్లో భాగస్వామ్యం ద్వారా చదువుల్లోనూ బాగా రాణించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల దిశగా ప్రోత్సహించాలని కోరారు. పిల్లలను ఆటల వైపు మళ్లించి, వారిలో క్రమశిక్షణ, మానసికోల్లాసం, దేహదారుఢ్యం పెంపొందించడంతో పాటు విద్యార్థి దశలోనే ఆటల్లో శిక్షణనిచ్చి, మెళకువలు నేర్చుకునేలా తమవంతు కృషిచేయాలని పిలుపునిచ్చారు అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు మరియు ధృవపత్రములను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ ఉపాధ్యక్షులు డా.వి.ఎస్.ప్రసాద్, ఉపాధ్యక్షులు నున్న సురేష్, కార్యదర్శి కుసుంబచ్చన్, కోశాధికారి అశోక్ కుమార్, మాజీ ఏ.ఎమ్.సి చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, ఎపిక్ బాడ్మింటన్ స్టేడియం యాజమాన్యం, పలువురు కోచ్‌లు, జిల్లా నలుమూలలనుండి విచ్చేసిన క్రీడాకారులు పాల్గొన్నారు.

శంబలనగరి ఆశ్రమంలో తెలంగాణ శాసనసభా పక్ష నాయకుడు మల్లు భట్టివిక్రమార్క దంపతులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, రాజీపేట గ్రామంలోని శంబల నగరి ఆశ్రమంలో గాయత్రిమాతను తెలంగాణ శాసనసభా పక్ష నాయకుడు, ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క, నందిని దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే భట్టితో పాటు ఏఐసీసీ సభ్యులు, ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్సీ కె.ప్రేమసాగర్రావు, మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కె.సురేఖ, హైదరాబాద్ కల్యాణ్ కనస్ట్రక్షన్ అధినేత వి.మురళీకృష్ణ, రాజేశ్వరి దంపతులు ఉన్నారు. వీరికి ఆశ్రమ ప్రతినిధులు జీఎస్.రావు, కె.సదాశివ రావు, డి.మల్లికార్జున రావు, కిషోర్ లు స్వాగతం పలికారు. ఆశ్రమం విశిష్టత, ధ్యానం నాన్న గురించి, గోవులు, శక్తిపీఠం, దేవతామందిరం, ఊర్ధ్వ ఉధాన వాయు లింగం గురించి వివరించారు. ధ్యానం అమ్మ లక్ష్మీ అతిథిలకు తులసిమాలలు వేసి, జ్ఞాపికలు అందజేశారు.